క్లుప్తంగా

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024– 25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : హైదరాబాద్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని బుధవారం హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వెండి హారతి ప్లేట్ అందజేత



ఆలయంలో హారతి ప్లేట్ అందజేస్తున్న పవన్‌కుమార్ -సాహితి దంపతులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనృసింహస్వామివారికి హైదరాబాద్‌కు చెందిన చెన్నూరు పవన్‌కుమార్– సాహితి దంపతులు రూ.20 వేల విలువ గల 250 గ్రాముల వెండి హారతి ప్లేట్‌ను దేవస్థాన అనువంశిక ధర్మకర్త, చైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌లకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ చైర్మన్, అర్చకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పద్మనాభాచార్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నక్క బాలుగౌడ్, అధ్యక్షుడు



షేక్ మీరా, ప్రధాన కార్యదర్శి

హుజూర్‌నగర్ : పట్టణంలో బుధవారం హుజూర్‌నగర్ డాక్యుమెంట్ రైటర్స్, స్టాంప్ వెండర్ల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నక్క బాలుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ మీరా, ఉపాధ్యక్షుడిగా పి.దయాసాగర్, కోశాధికారిగా కె.వీరేష్, సహాయ కార్యదర్శిగా షేక్ షాకీర్, జిల్లా కోఆర్డినేటర్లుగా కె.వెంకటేశ్వర్లు, ఎండి హలీమ్, గౌరవ అధ్యక్షులుగా అష్రఫ్ అలీ, జానీ పాషా, గౌరవ సలహాదారుడిగా రజాక్ బాబా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సురేష్, జావిద్, భద్రయ్య, శివ, జానీ బాబా, నబీ, నరేష్, జానీపాషా, జడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి ప్రత్యేక పూజలు



గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం శ్రీగోదాదేవికి పగల్ పత్తు పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంజరి ఉత్సవం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, ఆరగింపు, మంగళాశాసనం, అర్థ తాత్పర్యం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాల అనంతరం గోమాతకు భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, ధర్మకర్తలు సురభి కుషల్, సైదులు, కనకయ్య, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది కిరణ్‌కుమార్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

వంశీకృష్ణకి నివాళి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురంలో సీపీఎం నాయకుడు శాఖమూరి వంశీకృష్ణ 11వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్, మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహారావు, శశికళ, పద్మ, గోపరాజు, గోపి, కృష్ణమూర్తి, పాపారావు, రంగారావు తదితరులు ఉన్నారు.

స్త్రీల విద్యాభివృద్ధికి సావిత్రీబాయి కృషి



హుజూర్‌నగర్ : సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు



నేరేడుచర్ల: సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా, ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అని ప్రిన్సిపాల్ వీడీఎస్ ప్రసాద్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.అరుణ, హరుణ్ జ్యోతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని అభ్యాస్ స్కూల్, పెంచికల్‌దిన్న ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శీలం సీతారాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, అనిల్, ఉపాధ్యాయులు రాఘువారెడ్డి, వెంకటేశ్వర్లు, గోపయ్య, శ్యాంసుందర్‌రావు, యాదయ్య, యాస్మీన్, నవీన్‌కుమార్, బాబా, నాగమణి, జ్యోతిరామ్‌పూలే యూత్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, జావిద్, సంజయ్, భార్గవ్, సైదులు, హేమంత్, పవన్ తదితరులు ఉన్నారు.

బాలికల గురుకుల పాఠశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతిని నేరేడుచర్లలో బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, నాయకులు రామస్వామి, నగేష్, అజయ్, వెంకటేశ్వర్లు, సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



నడిగూడెం : బాలికల గురుకుల పాఠశాలలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి

గరిడేపల్లి : మహిళల విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని ప్రధానోపాధ్యాయుడు కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని వెలిదండ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో సావిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు కళావతి, సువర్ణ, చంద్రకళ, నాగలక్ష్మిలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి, సీవీరావు, బుచ్చారావు, కేవీ సత్యనారాయణ, లక్ష్మయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్న గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గరిడేపల్లి : వెలిదండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

ప్రజాపాలనలో అందరూ భాగస్వాములు కావాలి

గరిడేపల్లి : ప్రజాపాలన కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. నూతన ప్రభుత్వంలో మండలంలో నిలిచిపోయిన పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గానుగబండ, రాయినిగూడెం ఎంపీటీసీలు పరమేష్, సందీప్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం గ్రామాల్లోని చెరువులని సాగర్ నీటితో నింపాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ఎంపీపీ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, సూపరింటెండెంట్ సుభాని, ఎంపీఓ మౌలానా, పీఆర్ ఏఈ ప్రదీప్, ట్రాన్స్‌కో ఏఈ నగేష్, మండల విద్యాధికారి చత్రునాయక్, ఏపీఓ సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెండెం సుజాత

ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచాలి

కోదాడఅర్బన్ : భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కోరారు. బుధవారం కోదాడలోని భవన నిర్మాణ సంఘం కార్యాలయంలో జరిగిన కోదాడ మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం జనరల్ బాడీ బుధవారం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల సహజ మరణాలకు మూడు లక్షలు, ఇంట్లో కూతురు పెళ్లికి రూ.50 వేలు ఇవ్వాలన్నారు. కార్మికుల పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించి పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మేకల శ్రీనివాసరావు, సలహాదారుడిగా వెంకటరెడ్డి, అధ్యక్షుడిగా వేముల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖాసీం, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు లతీఫ్, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంబటి భాస్కర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సైదులు, దుర్గారావు, నాగయ్య, వెంకన్న, నాగుల్ మీరా, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన అధ్యక్షుడిని సత్కరిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

పేద మహిళలకు చీరల పంపిణీ

కోదాడరూరల్ : పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ మండలంలోని దోరకుంట చర్చిలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌడం హనుమంతరావు పేద క్రైస్తవ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూమాటి వరప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్నేని బాబు, సామినేని ప్రమీల, రేపూరి వెంకటాచారి, ఇర్ల సీతారాంరెడ్డి, డాక్టర్ జబ్బార్, పత్తిపాక వెంకటేశ్వర్లు, నరేందర్ తదితరులు ఉన్నారు.



మహిళలకు చీరలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైభవంగా లక్ష కుంకుమార్చన



లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

హుజూర్‌నగర్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో బుధవారం లక్ష కుంకుమార్చన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలో శ్రీ కృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు జరిపి, లక్ష కుంకుమను దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఆలయంలో శ్రీకృష్ణ, గోదా ఉత్సవమూర్తులకు పంచాభిషేకాన్ని నిర్వహించారు. సరస్వతి అమ్మవారి మూలవర్లకు పట్టువస్త్రాలు, పూల మాలలను ధరింపజేశారు. సాయంకాలం స్వామివారిని, అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, ధర్మకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల వితరణ

గరిడేపల్లి : అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో పూజలందుకున్న అక్షింతలకు బుధవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, బొలిశెట్టి వినోద, మరికంటి యశోద, బత్తిని వీరమ్మ, నిర్మల, పోకల రజిత, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం నుంచి అయోధ్య రామమందిర అక్షింతల కలశాలను రామాలయానికి పురోహితులు, భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం అక్షింతలకు పూజలు చేశారు. అదేవిధంగా నర్సింహాపురం గ్రామంలో కూడా అయోధ్య అక్షింతలకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు.



గరిడేపల్లి : పొనుగోడు గ్రామంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



మోతెలో..

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మఠంపల్లి : మండల కేంద్రంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత తాటికొండ వేణుగోపారెడ్డి.. మేకపాటి గౌతమ్‌రెడ్డి ఫౌండేషన్ సహకారంతో, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 60 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులు కల్పన, పాపిరెడ్డి, జానకి, పద్మ, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి



హమాలీల సమావేశంలో మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల : సెంట్రల్ వేర్ హౌజింగ్‌లో ఎగుమతి, దిగుమతి చేస్తున్న హమాలీ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్లలో జరిగిన సీఐటీయూ అనుబంధ సంఘం సెంట్రల్ వేర్ హౌజింగ్ హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్, ఎస్టీ, బీసీ, మైనార్టీ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బోనస్, పండుగల అలవెన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, రామ్మూర్తి, నగేష్, శ్రీను, సాంబయ్య, పాపయ్య, నాగరాజు, నాగయ్య, దేవోజి తదితరులు ఉన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు, తదితరులు

మునగాల : మండలంలో తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జనవరి 22న పాఠశాల స్థాయి, 29న మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించబోయే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.ఆంజనేయులు కోరారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సైన్స్ టాలెంట్ టెస్ట్‌లు విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తాయన్నారు. కార్యక్రమంలో స్థానిక జెడ్పీ హెచ్‌ఎస్ హెచ్‌ఎం సీతారామరాజు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ జాఫర్, ఆయుర్వేద వైద్యురాలు పూజామాధురి, స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కొల్లు స్వేత, ఆర్‌ఐ శ్రీనివాసరావు, క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భానుపురి (సూర్యాపేట) : తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. డిపో జేఏసీ నాయకులూ అంజయ్య, డి.రవికుమార్, బత్తుల సుధాకర్, వి.లక్ష్మయ్య, యల్లమ్మ, ఎలేంద్ర, జరీనా బేగం, జేపీరావు, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

కోదాడ : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాసు చేసుకోవాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్ కోరారు. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని 21వ వార్డులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు పత్రాలు ఉచితంగా అందజేస్తామని, ప్రజలు ఎవరూ కొనుగోలు చేయవద్దని సూచించారు. దరఖాస్తు పత్రాలు అమ్మితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి, ఏఈ మల్లెల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

చిలుకూరు : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సరిత కోరారు. బుధవారం మండలంలోని రామ్‌చంద్రానగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, గ్రామ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, డీలర్లు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు మండలంలో..

మేళ్లచెరువు : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతి, ఎంపీపీ పద్మసైదేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని హేమ్లాతండా, వేపలమాధవరం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, సర్పంచ్‌లు సునితబాలరాజు, భిక్షం గ్రామస్తులు పాల్గొన్నారు.

మోతె మండలంలో..

మోతె : ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ నియోజకవర్గ ప్రత్యేక అధికారి గూడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని రాఘవాపురం, ఉర్లుగొండ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవరెడ్డి, మండల అభివృద్ధి అధికారి హరిసింగ్‌నాయక్, డీటీ సూరయ్య, ఏఈలు ఉపేందర్, ఆర్‌ఐ రాధారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ వినోద, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



కోదాడ : 21వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్



హుజూర్‌నగర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ మేనేజర్ యాకుబ్ పాషా



మునగాల : నారాయణగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ



మోతె : రాఘవాపురంలో ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారి

ప్రతి దరఖాస్తును స్వీకరిస్తాం

మునగాల : ప్రజాపాలన గ్రామసభలలో ప్రజలిచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరిస్తామని ఎంపీపీ ఎలక బిందు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని నారాయణగూడెం, జగన్నాథపురం, సీతానగరం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో వారు పాల్గొని మాట్లాడారు. ఏమైన సమస్యలు ఉంటే ప్రజలు తెల్లకాగితంపై రాసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.ఆంజనేయులు, సర్పంచ్‌లు గోపిరెడ్డి వెంకటరెడ్డి, వెంపటి భీష్మారావు, పుల్లూరి శాంత, మణికంఠ, ఏపీఓ మహేష్, సర్పంచ్‌లు మామిడి అనితవెంకటేశ్వర్లు, గుండాల గంగులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

12వ వార్డులో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 12వ వార్డులో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బైరెడ్డి జితేందర్‌రెడ్డి, రణపంగ నాగయ్య, బచ్చలకూరి ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని 9, 10, 23, 24 వార్డుల్లో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ యాకుబ్‌పాషా దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 1,145 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమాలలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డుల అధికారులు, ఇన్‌చార్జ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చేందుకు ప్రజాపాలన

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రేగులగడ్డతండా, తాళ్లమల్కాపురం, ఎల్బీనగర్, రామచంద్రాపురం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ వనజ, ప్రత్యేక అధికారులు శ్రీనివాస్, సంతోష్, మౌలానా, మౌనిక, ఉష, వెంకటేశ్వర్లు, జ్యోతి, రాములు, స్వప్న, నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పద్మ, తహసీల్దార్ జ్యోతి



చిలుకూరు : రామ్‌చంద్రానగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ సరిత



గరిడేపల్లి : రేగులగడ్డతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పెండెం సుజాత

గడ్డివాము దగ్ధంపై పోలీసులు విచారణ జరపాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో మంగళవారం రాత్రి గడ్డివాము దగ్ధం కావడంపై పోలీసులు విచారణ జరపాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి కోరారు. గడ్డివాము దగ్ధమైన ప్రదేశాన్ని బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేశ్వరరావు సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డితో కలిసి పరిశీలించి మాట్లాడారు. నాగేశ్వరరావుకు చెందిన రూ.2 లక్షల విలువ గల 22 ట్రాక్కుల గడ్డి కాలిపోయిందని, ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా దుండగులు నిప్పు పెట్టారా అనే కోణంలో పోలీసులు విచారణ జరపాలని కోరారు. బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి షేక్ నబీ తదితరులు ఉన్నారు.



లింగగిరిలో గడ్డివాము దగ్ధమైన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

అయ్యప్ప, శివ మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు బుధవారం దాత చల్లా ప్రతాప్‌రెడ్డి -మౌనిక దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 300 మంది అయ్యప్ప, శివ మాలధారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, రంగా, నాగారాజు, మాలధారులు ఉన్నారు.